# వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే

**చేర్యాల, నవంబర్ 27 (సిద్దిపేట పవర్)**

చేర్యాల మండలం ఆకునూరు గ్రామానికి చెందిన సందబోయిన వెంకటేష్ వివాహం జరుగగా, ఈరోజు వారి ఇంటికి వెళ్లి శుభాకాంక్షలు తెలిపి నూతన వధూ వరులను ఆశీర్వదించారు జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి.. నూతన వధూవరులు జీవితంలో అన్యోన్యంగా, ఆదర్శంగా జీవించాలి అని ఆశీర్వదించారు..ఈ సందర్భంగా వెంకటేష్ కుటుంబ సభ్యులు ఎమ్మెల్యే పల్లా కి ధన్యవాదాలు తెలిపారు..



## స్థానిక సర్పంచ్ ఎన్నికల నిర్వహణకు పటిష్టమైన ఏర్పాట్లు నిర్వహిస్తున్నట్లుఎంపీడీవో గణేష్ రెడ్డి స్థానిక ఎస్సై సమిత తెలిపారు

**సిద్దిపేట పవర్ నవంబర్ 27 మిరుదొడ్డి**

స్థానిక సంస్థ ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో కొనసాగేలా ప్రత్యేక చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఎంపీడీవో గణేష్ రెడ్డి తెలిపారు. సిద్దిపేట జిల్లా మండల కేంద్రమైన మిరుదొడ్డి లోని అందే మిరుదొడ్డి పోలింగ్ కేంద్రాలను పరిశీలించారు నవంబర్ 30వ తేదీ నుంచి నామినేషన్ల ప్రక్రియ కొనసాగుతుందని డిసెంబర్ 14 నిర్వహించడం జరుగుతుందని తెలిపారు పోలింగ్ కేంద్రాల వద్ద ఎలాంటి అవాంఛనీయ ఘటన జరగకుండా ముందస్తు ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు స్థానిక సర్పంచ్ ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరిగేలా ప్రజలు ప్రజాప్రతినిధులు సహకరించాలని ఈ సందర్భంగా తెలిపారు ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి పలు గ్రామాలకు కార్యదర్శులు అధికారులు పాల్గొన్నారు.



# అందె శ్రీ గారికి నివాళులు

- **ఉద్యమ నిరుద్యోగ కళాకారుల కమిటీ ఆధ్వర్యంలో సంతాప సభ**

**సిద్దిపేట:**

తెలంగాణ ఉద్యమ నిరుద్యోగ కళాకారుల కమిటీ ఆధ్వర్యంలో ప్రజా కవి, లోకకవి, కీర్తిశేషులు అందె శ్రీ కి ఘన సంతాప సభ నిర్వహించారు. తెలంగాణ రాష్ట్ర ఉద్యమ వేళ ఏ బహిరంగ సభ జరిగినా, ప్రజా పోరాటం జరిగినా, అందె శ్రీ ఉద్యమగీతం వినిపించకుండా ఏ కార్యక్రమం జరిగింది లేదని జిల్లా అధ్యక్షులు పిన్నింటి దాసు ఈ సందర్భంగా తెలిపారు.సభ మొత్తం అందె శ్రీ భావోద్వేగ భరిత పాటలతో సాగింది. “మాయమైపోతున్నడమ్మా మనిషన్నవాడు”, “కొమ్మ చెక్కితే బొమ్మరా, కొలిసి మొక్కితే అమ్మారా”, “చూడ చక్కని తల్లి” వంటి హృదయాన్ని హత్తుకునే గీతాలుతో కళాకారులు ఆయన సేవలను స్మరించారు. ఈ కార్యక్రమాన్ని స్థానిక మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్ రావు సహకారంతో నిర్వహించినట్లు నిర్వాహకులు తెలిపారు. సభకు అతిథులుగా కళాంజలి రాజేశ్, ఎస్ ఎస్సీ బాలు, వివి కన్నా తదితరులు హాజరయ్యారు. కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శులు ఎర్రవెల్లి శీను, భుజంగం, పరమేష్, శ్రీనివాస్ యాదవ్తో పాటు జిల్లా నాయకులు రామ్ సాగర్, లక్ష్మణ్, సోము నరేష్, రాజు, విధమౌళి, మురళి, ఉదయ్, రేణుక, శృతి తదితర కళాకారులు పాల్గొన్నారు.






## దౌల్తాబాద్, రాయపోల్ మండలాల్లో ఆయా క్లస్టర్ లలో నామినేషన్ ప్రక్రియలను పరిశీలించిన జిల్లా కలెక్టర్ కె హైమావతి.

**దుబ్బాక సిద్దిపేట పవర్ న్యూస్ సిద్దిపేట నవంబర్ 27. ప్రతినిధి**

గురువారం 2వ సాధారణ గ్రామ పంచాయతీ ఎన్నికలు 2025 మొదటి విడత నామినేషన్ ప్రక్రియలో భాగంగా దౌల్తాబాద్, రాయపోల్ మండలాల్లో ఆయా క్లస్టర్ లలో నామినేషన్ ప్రక్రియలను జిల్లా కలెక్టర్ కె హైమావతి పరిశీలించారు.దౌల్తాబాద్ మండలకేంద్రంలోని గ్రామపంచాయతీ కార్యాలయంలో నామినేషన్ ప్రక్రియను జిల్లా కలెక్టర్ కె. హైమావతి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. దౌల్తాబాద్ మండలంలో 4 క్లస్టర్ ఏర్పాటు చేసి గ్రామపంచాయతీ నామినేషన్ స్వీకరణ చేశామని ఈ దౌల్తాబాద్ క్లస్టర్ లో దౌల్తాబాద్, దీపాయంపల్లి, లింగరాజ్ పల్లి గ్రామలకు సంబంధించి నామినేషన్ స్వీకరిస్తున్నామని ఎంపిడిఓ కలెక్టర్ కి తెలిపారు. హెల్ప్ డెస్క్ ను పరిశీలిస్తూ అభ్యర్థులకు ఆయా ఫామ్ లలో వివరాలు రాయడానికి ప్రతిదీ క్లుప్తంగా తెలపాలిని, స్టేట్ ఎలక్షన్ కమిషన్ నియమావళి ప్రకారం నామిని అభ్యర్థి వివరాలు క్లుప్తంగా తనికి చేశాకే నామినేషన్ పత్రాలను స్వీకరించాలని స్టేజ్ 1, 2 అర్ఓ లకు తెలిపారు. క్లస్టర్ చుట్టూ 100మీటర్ల పరిధిలో 144 సెక్షన్ అమలు చేస్తూ నామిని అభ్యర్థితో ఇద్దరినీ మాత్రమే లోపలికి పంపాలని, పగడ్బందిగా బందోబస్తు నిర్వహించాలని పోలీస్ అధికారులను ఆదేశించారు.గ్రామపంచాయతీ ప్రాంగణంలోని అంగన్వాడి కేంద్రము 3 ను జిల్లా కలెక్టర్ సందర్శించి అంగన్వాడీ పిల్లలతో ఆప్యాయంగా పలకరించారు. పూర్వ ప్రాథమిక విద్యలో అందించే అన్ని సౌకర్యాలు పిల్లలకు అందించాలని బలవర్ధకమైన ఆహారం, ఆట వస్తువులు అన్ని అందించాలని అంగన్వాడీ టీచర్ ను ఆదేశించారు. ఆహార పదార్థాలు తనికి చేస్తూ పిల్లలకు రుచికరంగా వండాలని ఆదేశించారు. రాయపోల్ మండలంలోని గ్రామపంచాయతీ కార్యాలయంలో గ్రామపంచాయతీ ఎన్నికల నామినేషన్ ప్రక్రియను జిల్లా కలెక్టర్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. రాయపోల్ మండలంలో 5 క్లస్టర్లు స్వీకరిస్తున్నట్లు రాయపూర్ క్లస్టర్లలో రాయపోల్, తిమ్మక్కపల్లి, లింగారెడ్డిపల్లి గ్రామాల నామినేషన్ పక్రియలు స్వీకరిస్తున్నట్లు ఎంపీడీవో కలెక్టర్ కి తెలిపారు. స్టేట్ ఎలక్షన్ కమిషన్ మార్గదర్శకాల ప్రకారం ప్రతిదీ క్లుప్తంగా తనికి చేశాకే స్లిప్ అందజేయాలని స్టేజ్ 1, 2 అర్ఓ లను ఆదేశించారు. రాయపోల్ మండలంలోని అనాజిపూర్ క్లస్టర్ అనాజిపూర్ గ్రామపంచాయతీ కార్యాలయంలో నామినేషన్ ప్రక్రియను జిల్లా కలెక్టర్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ క్లస్టర్ లో అనాజిపూర్, మంతూరు, చిన్నమాసన్ పల్లి, ఆరేపల్లి(ఎస్ జె) గ్రామాల నామినేషన్ లు స్వీకరిస్తున్నట్లు అధికారులు కలెక్టర్ కి తెలిపారు. స్టేట్ ఎలక్షన్ కమిషన్ మార్గదర్శకాల ప్రకారం ప్రతిదీ క్లుప్తంగా తనికి చేశాకే స్లిప్ అందజేయాలని స్టేజ్ 1, 2 అర్ఓ లను ఆదేశించారు.



# దీక్షా దివస్‌ను విజయవంతం చేయాలి





- **ప్రాణాన్ని ఫణంగా పెట్టి రాష్ట్రాన్ని సాధించిన కేసీఆర్.. తెలంగాణను మోసం చేస్తాడా: హరీశ్‌రావు**

**సిద్దిపేట పవర్ ప్రతినిధి:**

కేసీఆర్ తెలంగాణ రాష్ట్రాన్ని సాధించి, పదేండ్లు పాలించి రాష్ట్రాన్ని అభివృద్ధి చేసిండని హరీశ్‌రావు తెలిపారు. ప్రాణాన్ని ఫణంగా పెట్టి రాష్ట్రాన్ని సాధించిన నాయకుడు కేసీఆర్ అని కొనియాడారు. అలాంటి నాయకుడు తెలంగాణను మోసం చేస్తాడా అని ప్రశ్నించారు. సిద్దిపేట జిల్లా బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన దీక్షా దివాస్ సన్నాహక సమావేశంలో హరీశ్‌రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా హరీశ్‌రావు మాట్లాడుతూ.. కొన్ని దశాబ్దాల కలను, కోట్ల మంది కలను కేసీఆర్ నిజం చేసిండని తెలిపారు. అబద్ధాలు చెప్పి మాయమాటలు చెప్పి రేవంత్ రెడ్డి గద్దెనెక్కిండని హరీశ్‌రావు విమర్శించారు. రేవంత్ రెడ్డికి ఎంతసేపు ఓట్ల రాజకీయం తప్ప రాష్ట్రం మీద ప్రజల మీద శ్రద్ధ లేదని మండిపడ్డారు. 42 శాతం రిజర్వేషన్లు అని బీసీలను రేవంత్ రెడ్డి మోసం చేశారని మండిపడ్డారు. రాష్ట్రాన్ని సాధించిన కేసీఆర్‌కు, ఈ కాంగ్రెస్ నాయకులకు పోలిక లేదని అన్నారు. కాళేశ్వరం కూలిందని ప్రచారం చేస్తారు.. మరి మలన్నసాగర్ లో కొండ పోచమ్మలో నీళ్ళెక్కడివి అని ప్రశ్నించారు. ఎక్కడ కాలువలు తవ్వి నీళ్ళు ఇస్తే కేసీఆర్‌కు పేరు వస్తుందని ఆ పని ఆపేశారని అన్నారు. అలాంటి రాజకీయాల కోసం చూసే కాంగ్రెస్ నాయకులకు మనకు పొంతన లేదని స్పష్టం చేశారు. ఇక దీక్షా దివస్ నేపథ్యంలో రాష్ట్ర ప్రజలకు హరీశ్‌రావు ఒక ప్రతిపాదన చేశారు. ఉద్యమంలో నేను అనే ట్యాగ్‌లైన్‌తో.. తెలంగాణ ఉద్యమం నాటి జ్ఞాపకాలు, అనుభూతులు, పోరాట సన్నివేశాలను గుర్తుచేస్తూ ఫొటోలను సోషల్‌మీడియా హ్యాండిల్స్‌లో షేర్ చేయాలని పిలుపునిచ్చారు. నవంబర్ 29వ తేదీ నుంచి డిసెంబర్ 9వ తేదీ వరకు ఉద్యమ ఫొటోలను రోజుకు ఒకటి షేర్ చేయాలన్నారు. నాలుగేండ్ల పాటు సిద్దిపేటలో దీక్షా శిబిరం నడిపించుకున్నామని హరీశ్‌రావు అన్నారు. ఆ ఉద్యమ జ్ఞాపకాల కోసం క్యాంపు ఆఫీస్ ముందు ఆ పైలాన్ ఏర్పాటు చేసుకోబోతున్నామని తెలిపారు. మీరందరూ ఏకాభిప్రాయంతో సిద్దిపేట రూరల్ పోలీస్ స్టేషన్ దగ్గర అంబేద్కర్ విగ్రహానికి పూల మాల వేసుకొని దీక్షా దివస్ ను ప్రారంభించుకుందామని పిలుపునిచ్చారు. అక్కడి నుండి కోటిలింగాల వద్ద తెలంగాణ తల్లి విగ్రహానికి వందనం సమర్పిద్దామని.. ముస్తాబాద్ చౌరస్తా లో జయశంకర్ సార్ విగ్రహానికి పూల మాల వేసి, పాత బస్టాండ్ మీదుగా క్యాంప్ ఆఫీస్ వద్దకు వెళ్లి పైలాన్ శంకుస్థాపన చేసుకుందామని షెడ్యూల్ తెలిపారు. పార్టీ కార్యాలయంలో ఉద్యమ ఫొటో గ్యాలరీ పెట్టుకుందామన్నారు. మీ దగ్గర ఇంకా అరుదైన ఫొటోలు ఉంటే క్యాంపు ఆఫీస్ లో అందించాలని కోరారు. ఆ రోజు అమరుల కుటుంబాలను కూడా సన్మానం చేసుకుందాం. ఆ కుటుంబాలను గౌరవించుకుందామన్నారు. మీ మీ మండలాల్లో ఎవరైనా ఉంటే ఎల్లుండి తీసుకొని రండి.. మంచిగా వారిని గౌరవించుకుందామని చెప్పారు. ఎంత వీలైతే అంత మందిని రమ్మని చెప్పండి. పార్టీ శ్రేణులు, అభిమానులు, ఉద్యమకారులను తీసుకురావాలన్నారు.

# గ్రామాల్లో ప్రైవేట్ ఫైనాన్స్‌ల ఆగడాలు.

- **కాళ్లు మొక్కిన కనికరించని హిందుజ ఫైనాన్స్**
- **లోను కట్టలేదని ఇల్లుకు తాళం.**
- **భర్త,కూతురు మరణంతో పెండింగ్ లో ఉన్న రుణం.... ఇల్లుకు తాళంతో రోడ్డున పడ్డ రజయ బేగం... ఆదుకోవాలని ప్రభుత్వానికి వేడుకలు...**

**సిద్దిపేట పవర్ ప్రతినిధి:**





కాళ్లు మొక్కిన కనికరించలేదని, మా ఇల్లును సీజ్ చేసి మమ్ముల రోడ్డున పడేశారని ఓ మహిళ బోరుణ విలపించింది. వివరాల్లోకి వెళితే చిన్నకోడూరు మండలం మాచాపూర్ గ్రామానికి చెందిన రజియ బేగం గఫూర్ లకు నలుగురు ఆడపిల్లలు ఉన్నారు.ఇద్దరిదీ వివాహం అయింది. ఒక అమ్మాయి మరణించి మరో అమ్మాయి వివాహానికి ఉంది. రజియా బేగం గఫూర్ లు హిందూజ ఫైనాన్స్ లో ఏడు లక్షల రుణం తీసుకున్నారు.14 జూన్ 23 లో చిన్న కూతురు కరిష్మా మరణించింది.14 అక్టోబర్ 23 రోజున భర్త గఫూర్ మృతి చెందాడు. భర్త కూతురు మృతి చెందడంతో రజియా బేగం పక్షవాతంతో మంచాన పడింది. 16 నెలలుగా లోను పెండింగ్ లో ఉండిపోయింది. గత రెండు నెలల క్రితం నోటీసులు అందించి మీ ఇల్లును సీజ్ చేస్తామని చెప్పినట్లు తెలిపారు. హిందూజా ఫైనాన్స్ ఆఫీసు చుట్టూ తిరిగిన ఎవరూ పట్టించుకోలేదన్నారు. శనివారం మధ్యాహ్నం వచ్చి మమ్ములను ఇంట్లో నుండి వెళ్లగొట్టి ఇల్లుకు తాళం వేశారన్నారు. కాళ్లు మొక్కిన కనికరించలేదన్నారు. భర్త కూతురు మరణంతో నిరాశులయిన కుటుంబాన్ని పోషించలేక ఇబ్బందుల్లో పడ్డానన్నారు. ఫైనాన్స్ రుణం మంజూరు చేసేటప్పుడు 50 వేల లంచం తీసుకొని రుణం మంజూరు చేశారన్నారు. 80 వేల రూపాయలు తీసుకొని భార్యా భర్తలకు ఇద్దరికీ జీవిత బీమా చేస్తున్నామన్నారు. మా భర్త గఫూర్ మరణించగా నేను పక్షవాతంతో సంవత్సరం పాటు మంచాన పడిన మాకు ఎలాంటి ప్రమాద బీమా డబ్బులు ఫైనాన్స్ నుండి రాలేదన్నారు. ప్రమాద బీమాలు పనిచేయనప్పుడు అన్ని డబ్బులు ఎందుకు తీసుకున్నారని ఆమె బోరున విలపించారు. భర్త మరణంతో ఆగమైన నా కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు. ఫైనాన్స్ రికవరీ ఆఫీసర్ విజేందర్ ను వివరణ కోరగా అప్పు కట్టలేదు సీజ్ చేశామని తెలిపారు.

# రాజ్యాంగ దినోత్సవ ఫోటో ఎగ్జిబిషన్

- **సందర్శించిన అదనపు సొలిసిటర్ జనరల్ బి. నరసింహ శర్మ**

**హైదరాబాద్, నవంబర్ 27 (సిద్దిపేట పవర్)::**

రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకుని సెంట్రల్ బ్యూరో ఆఫ్ కమ్యూనికేషన్ (సీబీసీ), కేశవ్ మెమోరియల్ ఎడ్యుకేషన్ సొసైటీల ఆధ్వర్యంలో హైదరాబాద్‌లో నిర్వహించిన ఫోటో ప్రదర్శనను గురువారం తెలంగాణ హైకోర్టు భారత అదనపు సొలిసిటర్ జనరల్ బి. నరసింహ శర్మ సందర్శించారు. సీబీసీ-పీఐబీ అదనపు డైరెక్టర్ జనరల్ శ్రుతి పాటిల్‌తో కలిసి రాజ్యాంగ దినోత్సవం, వందేమాతరం@150 అంశాలపై ఏర్పాటు చేసిన సమాచార ప్యానెళ్లను ఆయన వీక్షించారు. తరువాత కేశవ్ మెమోరియల్ న్యాయ కళాశాల విద్యార్థులతో మాట్లాడుతూ..నరసింహ శర్మ “భారత ప్రాచీన రాజధర్మ సూత్రాల పునాదిపై మన రాజ్యాంగం నిర్మించబడింది. ఇది అత్యున్నత ధర్మగ్రంథం.” అని పేర్కొన్నారు. రాజ్యాంగ ప్రవేశికను గాఢంగా అధ్యయనం చేయాలని, జాతీయ సమగ్రతను కాపాడాలని విద్యార్థులను ఆయన కోరారు. హక్కులు, విధులు పరస్పర సంబంధితమని గుర్తు చేస్తూ--- రాజ్యాంగ విలువలను సామాన్యులకు చేరవేయడం యువత బాధ్యత అని సూచించారు. విద్యార్థుల అడిగిన చట్టం, రాజ్యాంగ అంశాలపై పలు ప్రశ్నలకు ఆయన సమాధానాలిచ్చారు. ఐదు రోజుల పాటు కొనసాగే ఈ ఫోటో ఎగ్జిబిషన్ బుధవారం ప్రారంభమై, ఈ నెల 30 వరకు ప్రజలకు అందుబాటులో ఉంటుందని నిర్వాహకులు తెలిపారు.



## బీఆర్ఎస్ దీక్షా దివాస్ సన్నాహక సమావేశంలో పాల్గొన దుబ్బాక శాసనసభ్యులు కొత్త ప్రభాకర్ రెడ్డి

**సిద్దిపేట పవర్ నవంబర్ 27 సిద్దిపేట**

సిద్ధిపేట అంటే ఉద్యమాల గడ్డ.. ఏ ఉద్యమమైన ఇక్కడి నుండే మొదలైంది. కెసిఆర్ నిరాహార దీక్ష, సాగరహారం, మిలియన్ మార్చ్ లాంటి ఎన్నో కార్యక్రమాలు ఇక్కడి నుండే అమలు జరిగింది. ఇక్కడ ఉన్న ప్రతి కార్యకర్త కృషి, యావత్ తెలంగాణ తిరుగుబాటు, కెసిఆర్ పోరాటం వల్లే తెలంగాణ రాష్టం వచ్చింది. తెలంగాణ ఇచ్చినం అని సంకలు గుద్దుకుంటున్న కాంగ్రెస్, బీజేపీలు ఉద్యమంలో ఎన్ని కేసులు భరించిల్లు, ఏ ధర్నాలో పాల్గొన్నారో చెప్పాలి. పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు జరిగాయి. రోడ్లు, రైలు, ప్రాజెక్టులు, గురుకులాలు ఇలా ఎన్నో సాధించుకున్నాం. కాంగ్రెస్‌వచ్చి 2ఏండ్లుఅవుతున్నఒక్కపనికూడా చేయలేదు.. ఎక్కడ తట్టెడు మట్టి తియ్యలేదు. కాంగ్రెస్ పాలనలో వ్యవస్థలన్నీ నిర్వీర్యం అయ్యాయి. పారిశుధ్యం పడకేసింది. 14 ఏళ్ళు ఈ రాష్ట్రం కోసం పోరాటం చేసినం.. మల్ల బీఆర్ఎస్ ను అధికారంలోకి తేవడానికి అందరం కలిసిగట్టుగా ముందుకు సాగుదాం. ప్రాణాలను కూడా లెక్కచెయ్యకుండా తెలంగాణ కోసం దీక్ష చేసిన పోరాటయోధుడు కెసిఆర్. ఆ శుభతరుణాన్ని స్మరించుకుంటూ.. మన సిద్ధిపేటలో 29 డిసెంబర్ రోజున జరిగే దీక్షా దివాస్ కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున గ్రామగ్రామం నుండి తరలివచ్చి విజయవంతం చెయ్యాలి...

